## దలవాయిపల్లిలో జనసేన ఏజెంట్‌పై
# దాడి చేసిన వైసీపీ నాయకులు





ఓబులవారిపల్లె, మే 13, ప్రభాతవార్త : రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పొలంపేట మండలంలో వైసీపీ నాయకులు జనసేన ఏజెంట్ రాజారెడ్డిపై కొల్లం గంగిరెడ్డి వర్గీయులు మరియు బాబుల్‌రెడ్డి అనుచరులు దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని పేట పోలీసు స్టేషన్‌లో టీడీపీ నాయకులు జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ చైతన్య, ఆర్వో లీలారాణి సమోంలో టీడీపీ నాయకులు పద్యాల సంఘం రాయలు టీడీపీ రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి కోపానందరెడ్డిలు పొలంపేట మండలం దలవాయిపల్లి బూతు వద్ద చేరుకొని అక్కడ జరిగిన సంఘటనలను సమీకరించి డీఎస్పీకి ఇలాంటి దాడులు చేయడం రౌడీలను ప్రోత్సహించడం మంచిది కాదని ఆయన వారికి జనరల్ ఏజెంట్ పారాలి వివరించారని ముఖం మీద 30 మంది అనుచరులు ఓటింగ్ జరుగుతున్న బూతులకు వచ్చి దాడి చేయడం పోలీసుల నిర్లక్ష్యమంటూ ఒక సీఐ ఏకపక్షంగా వ్యవహరిస్తూ జనసేన నాయకులను టీడీపీ నాయకులను టార్గెట్ చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. అనంతరం గంగిరెడ్డి అనే వ్యక్తిపై కొల్లం గంగిరెడ్డి వైసీపీ నాయకులు వర్గీయులు దాడులు నిర్వహించి విచక్షణారహితంగా దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టి టీడీపీ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడతామని ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, టీడీపీ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

ఫోటో: 1బిఎంటీ 13: ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

### బి.మఠం మండలంలో42బూత్‌లలో 83శాతం పోలింగ్

బి.మఠం, మే 13, ప్రభాత వార్త : బ్రహ్మంగారిమఠం మండలంలో డి.నేలటూరు, రామచంద్రాపురంలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. అనంతరం మరళా రాత్రి 8 గంటల వరకు సాగింది. ప్రశాంతంగా42బూత్‌లలో 83 శాతంతో పోలింగ్ జరిగింది. ఉదయం నుంచే మహిళలు కొత్తగా ఓటువేసే యువతి, యువకులు గంటల తరబడి క్యూలో నిలబడి తమఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు గతంలో లేని విధంగా ఓటర్లకు ఎండ వేడిమి తగలకుండా మంచినీటి సదుపాయం వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బి.మఠం ఎస్ఐ విద్యాసాగర్ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలిసు బందోబస్తు నిర్వహించారు.

## బసిరెడ్డిపల్లెలో స్వల్ప ఘర్షణ



వీరపునాయునిపల్లె, మే 13, ప్రభాతవార్త : మండలంలోని గంగిరెడ్డిపల్లె పోలీసుస్టేషన్ పరిధిలోని బుసిరెడ్డిపల్లెలో ఎన్నికల సందర్భంగా సోమవారం స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. బూత్ నంబరు 149లో వైఎస్‌ఆర్‌సీపీకి చెందిన లింగారెడ్డి వీరప్రతాప్‌రెడ్డి, లింగారెడ్డి శ్రీనివాసులు శ్రీనివాసులురెడ్డి, టీడీపీకి చెందిన నల్లబల్లి మాధవరెడ్డి, నల్లబల్లి ప్రసాద్‌రెడ్డిల మధ్య ఓటు వేసే విషయంలో గొడవ జరిగింది. ఈ గొడవలో నల్లబల్లె మాధవరెడ్డి ఎడమ చెవిని లింగారెడ్డి శ్రీనివాసులురెడ్డి కొరకడం వలన కొంచెం గాయమైనట్లు ఎస్సై వెంకటరెడ్డి తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడికి వచ్చి ఘర్షణను సర్దుబాటు చేశారు.

# జగన్‌కు ప్రారంభమైన గడ్డుకాలం
### - అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల, మే 13, ప్రభాతవార్త : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నేటి నుండి గడ్డుకాలం ప్రారంభమైందని అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. ఎన్నికల పోలింగ్ అనంతరం పులివెందులలోని తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వాతావరణాన్ని కల్పించినందుకు ప్రజల నుండి కృతజ్ఞతలు వెల్లువెత్తుతున్నాయన్నారు. నాలుగు దశాబ్దాల తరువాత పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఓటరు స్వేచ్ఛగా వారి ఓటును వినియోగించుకోవడం జరిగిందని, ఎటువంటి చిన్నపాటి ఘర్షణ లేకుండా పోలింగ్ జరిగిందన్నారు. సొంత నియోజకవర్గంలోనే జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకత పవనాలు వీచాయని బీటెక్ రవి అన్నారు. పులివెందులలో తెదేపా గెలవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టనుందని, జగన్ ఇంటికి పోవాల్సిందేనన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఉచితంగా వాటర్‌పాకెట్ల వితరణ



బద్వేలుఅర్బన్ , మే 13 ప్రభాతవార్త : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఉదయం 7 గంటలనుంచే ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రజలు పలు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. సోమవారం ఉక్కపోతతో కాసిన ఎండతో ప్రజలు క్యూలైన్‌లో వేసవి తాపంతో ఇబ్బందులకు గురయ్యారు. అయితే మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద జుబేర్ వాటర్ ప్లాంట్ యజమాని వారి సిబ్బంది ద్వారా ప్రజల దాహార్తి తీర్చేందుకు వారి వాహనాలతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లుకు వాటర్ పాకెట్లను పలువురికి ఉచితంగా అందజేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలకు వేసవిలో ఇబ్బంది పడకుండా ఉచితంగా వాటర్‌పాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# వేంపల్లెలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్



వేంపల్లె, మే 13, ప్రభాతవార్త : వేంపల్లె మండల వ్యాప్తంగా సోమవారం ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటు వేసేందుకు వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చారు. ఉదయం 6.00గంటలకే ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు తరలివచ్చారు. మధ్యాహ్నం వరకు పోలింగ్ బాగా జరగగా, 2.00గంటల నుండి మందకొడిగా సాగింది. బిడాలమిట్ట ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద వైఎస్‌ఆర్‌సీపీ, టీడీపీ నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగి స్వల్ప ఘర్షణకు దారితీసింది. దీంతో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు టీడీపీ నాయకులపై దాడిచేశారు. విషయం తెలుసుకున్న సీఐ చాంద్‌బాషా హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లి ఘర్షణ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐ చాంద్‌బాషాలు పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 80శాతంకుపైగా ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. చిన్న చిన్న సమస్యలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు, పోలీసులు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ఇడుపులపాయలో, ఏపీసీసీ మీడియాఛైర్మన్ తులసిరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డిలు వేంపల్లెలో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

వీరపునాయునిపల్లె : వీరపునాయునిపల్లె మండల వ్యాప్తంగా 31 బూత్‌లలో సోమవారం ఎన్నికల పోలింగ్ జరిగింది. ఉదయం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 85% ఓటింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు.



ఎన్నికల పరిశీలకులు రవీంద్రభారతి, అడిషనల్ ఎస్పీ సుధాకర్‌లు మండలంలోని పలు కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్‌ను పరిశీలించారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు ఓటింగ్ సరలిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీరపునాయునిపల్లె ఎస్సై వెంకటరెడ్డి గట్టి బందోబస్తు చర్యలు నిర్వహించారు.

# పోలింగ్ ప్రశాంతం

లబ్ధిపొందారని భావిస్తే మన ప్రభుత్వానికి ఓటు వేయాలని ,అదే మీ భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తుందన్నారు. అంతకు ముందుగా ఎక్స్ ఖాతా లో నా అవ్వా తాతలందరూ, నా అక్క చెల్లెమ్మలందరూ, నా అన్నదమ్ములందరూ, నా రైతన్నలందరూ, నా యువతీ యువకులందరూ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ , మైనార్టీలందరూ కదలి రండి, తప్పకుండా ఓటు వేయండి అంటూ ట్వీట్ చేశారు. వై.ఎస్ షర్మిలఏ.పి.సి.సి అధ్యక్షురాలు, ఎం.పి అభ్యర్థి వై.ఎస్ షర్మిలారెడ్డి తన భర్త అనిల్ కుమార్ తో కలసి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ లో నివాళులర్పించారు. అనంతరం ఇడుపులపాయ గ్రామంలోని మల్లెలమ్మ పోలింగ్ బూత్ 261లో తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఆమె పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు, కడపలలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. వై.ఎస్ షర్మిలారెడ్డి మాట్లాడుతూ ఇవిఎంలు ధ్వంసం చేసిన వారి పై చర్యలు తీసుకుని అభ్యర్థిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దాడులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి వి.విజయరామరాజు నగరంలోని ప్రకాష్ నగర్ మునిసిపల్ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. అలాగే అనకాపల్లి పార్లమెంట్ బి.జె.పి అభ్యర్థి సి.ఎం రమేష్ నాయుడు ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని అనకాపల్లికి బయలుదేరు వెళ్లి పోయారు. అలాగే కడప అసెంబ్లీ తెదేపా అభ్యర్థి ఆర్ మాధవిరెడ్డి, ఆమె భర్త పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులురెడ్డి పి.ఎం కార్యాలయం సమీపంలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

## రాజంపేటలో రాత్రి 9 గంటల వరకు పోలింగ్

నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 9:30 గంటల వరకు కూడా పోలింగ్ జరిగింది. రాజంపేట పట్నం మున్నూరులో రాత్రి 8 గంటల వరకు జరిగింది. అలాగే నియోజకవర్గంలోని2,3,15,16,24,68,71,81,89,91,104,109,124,133,139,148,149, 161,162,183,217,264,232,217, 264 %ఒ% 161,162 పోలింగ్ కేంద్రాల్లో రాత్రి పొద్దుబోయేంతవరకు కొనసాగింది.26 పోలింగ్ కేంద్రాల్లో 9 గంటల వరకు కూడా పోలింగ్ కొనసాగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్రావు తెలిపారు. ఆకేపాడులో వైసీపీ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి నందలూరు మండలం ఎర్ర చెరువు పల్లె లోను, చీటింగ్ ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి రాజంపేట మండలం ఎల్లా గడ్డ పోలింగ్ కేంద్రంలోనూ ఓటు వేశారు. తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు వీరబల్లి మండలం ఓదివీడులో ఓటు వేశారు. రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ పెనగలూరు మండలం కొండూరులో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



రాయచోటి నియోజకవర్గం నక్క వాళ్ళ పల్లెలో వైసీపీ ,తెలుగుదేశం వర్గాల మధ్య ఘర్షణ దృశ్యం




ఓటు వేసిన అనంతరం వైఎస్ షర్మిల దంపతులు



చాపాడు మండలం చిన్న గురవలూరు పోలింగ్ కేంద్రంలో స్వయంగా కడప ఎస్పీ సిద్ధార్ధ కౌశల్ వార్నింగ్ ఇస్తున్న దృశ్యం



రాజంపేటలో పోలింగ్ సరలిని తెలుసుకుంటున్న తెలుగుదేశం అభ్యర్థి బాలసుబ్రమణ్యం



పెనగలూరు మండలం కొండూరులో ఓటు వేసిన రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ

## పులివెందులలో
# ప్రశాంతంగా సాగిన పోలింగ్

### - రికార్డ్‌స్థాయిలో పోలింగ్ నమోదు - ఉదయం నుండి బారులు తీరిన ప్రజలు
### - ఎన్నికల సరళిని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్

పులివెందుల, మే 13, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డుస్థాయిలో పోలింగ్ శాతం నమోదైంది. ఉదయం 7.00గంటల నుండి ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో చిన్నపాటి ఘర్షణ తప్ప ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పులివెందులలోని పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కునాల్‌సిల్క్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ అధికారులతో మాట్లాడుతూ గుంపులుగుంపులుగా ఎవరినీ కూడా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దని, ఏజంట్లను కూడా గుంపులుగా ఉంచకుండా పరిమిత సంఖ్యలోనే అనుమతివ్వాలని, బూత్‌ల నందు ఏవైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఏ పోలింగ్ కేంద్రం వద్ద చూసినా మహిళలు, వృద్ధులు, యువకులు గంటల తరబడి క్యూలైన్లలో ఉంటూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇంత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ప్రజలు తరలిరావడం పులివెందుల ఎన్నికల్లో ఇదే మొదటిసారి. గతంలో ఎన్నడూలేని విధంగా ఎక్కువ మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పోలింగ్ శాతం కూడా అత్యధికంగా నమోదైంది.














## CHANGE OF NAME

నా పాస్ పోర్ట్ నంబర్ (ఎం 5483216)ప్రకారం మారాతు పెంచలయ్య అని తప్పుగా ఉన్నది.నా ఆధార్ కార్డు ( నంబర్ 844111655374) ప్రకారం మారాతు పెంచలయ్య నాయుడు c/o మారాతు పెద్ద చెంగయ్య , డోర్ నంబర్ 3-135-6 , ఎస్ వి నగర్ , ఆర్ ఎస్ రోడ్ , రాజంపేట , అన్నమయ్య జిల్లా,AP.516115. మార్చుకోవడమైనది.

## పీలేరులో 70.64 శాతం పోలింగ్

పీలేరు, మే 13 ప్రభాతవార్త:



163 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఒకటి,రెండు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది . నియోజకవర్గం ఆర్.ఓ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పర్యవేక్షణలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు నియోజకవర్గంలోని 281 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం 7గంటల నుంచే బారులు తీరారు. పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని సమస్యాత్మక నియోజకవర్గంగా గుర్తించిన ఎన్నికల సంఘం ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌క్యామ్‌లను ఏర్పాటుచేయించింది. అదేవిధంగా ఎలాంటి అల్లర్లుకు తావివ్వకుండా వివిధ పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటుచేసింది. పోలింగ్ ప్రారంభంలో మందకొడిగా సాగిన మధ్యాహ్నం వేగాన్ని పుంజుకుంది. ఉదయం 9గంటలకే 11.5 శాతం ఓట్లు మాత్రమే నమోదు కాగా 11గంటలకు 29 శాతం మధ్యాహ్నం ఒంటిగంటలకు 43 శాతం మధ్యాహ్నం 3గంటలకు 57 శాతం సాయంత్రం 5గంటలకు 70 శాతం ఓట్లు పోలైయ్యాయి. సాయంత్రం 6 గంటలక పోలింగ్ కేంద్రాల వద్ద అప్పటి వరకు ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సహకరించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. చివరగా పీలేరు నియోజకవర్గం పరిధిలోని 2,34,608 మంది ఓటర్లకు గాను 1,65,732 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 70.64 శాతం ఓట్లు పోలైయ్యాయి. ఈకార్యక్రమంలో ఆర్ఓ , జేసీ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్, ఏఆర్ఓ మహబూబ్‌బాషా, డీఎస్పీ, పీలేరు సీఐ మోహన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### చెదురు మధురు సంఘటనల
## మినహ ఎటికేలకు పోలింగ్ ప్రశాంతం.



రైల్వే కోడూరు మే 13 ప్రభాతవార్త...

ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న కొరముట్ల శ్రీనివాసులు,జనసేన అభ్యర్థి శ్రీధర్. రైల్వేకోడూరు మండలంలో సార్వత్రిక ఎన్నికల భాగంగా ఎటికేలకు స్వల్ప చెదురు మదురు సంఘటనలు మినహ ఎట్టికే లకు 67%తో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అదేవిధంగా వైసీపీ ఎమ్మెల్యే స్వగ్రామమైన రెడ్డివారిపల్లెలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఓటు వేశారు, కాగా జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ స్వగ్రామమైన ఓబులవారిపల్లి మండలంలోని ముక్క వారి పల్లి నందు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎన్నికల సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సంబంధిత రిటర్నింగ్ అధికారులు నిర్వహించారు. అయితే కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఈవీఎంలు మొరాయించడంతో దాదాపు గంటపాటు పోలింగ్ అన్నిచోట్ల నిలిపివేసినట్లు ఓటర్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో స్థానిక ఎంపీడీవో ప్రాంగణము నందు పోలింగ్ కేంద్రము వద్ద ఇరువర్గాలు మోహరించడంతో అలజడి ప్రారంభమైంది అదే విధంగా మాజీ ఎమ్మెల్సీ బి చంగల్ రాయుడు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి ఇరు వర్గాలు ఏదో ఒక కేంద్రం వద్ద రిగ్గింగ్ చేసే ప్రయత్నాలు ఉండడంతో ఇరువర్గాలు బాహ బహుకి దిగి దాదాపు 40 నిమిషాలు ఎంపీడీవో ప్రాంగణం దద్దరిల్లే విధంగా జేజేలు నినాదాలను చేపట్టారు. కాగా పోలింగ్ శాతం 67 వద్ద ఉండగా ఇంకా కొన్ని కేంద్రాల వద్ద పోలింగ్ సరళి జరుగుతూ ఉండడం విశేషం.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి



కడప వైద్యవిభాగం, మే 13, ప్రభాతవార్త: కడప నగరంలోని రమేష్ థియేటర్ వద్ద 179 పోలింగ్ బూతు కేంద్రంలో ఓటు హక్కును సోమవారం మాజీ మంత్రి పార్లమెంటు సభ్యులు సి.రామచంద్రయ్య, ఆయన సతీమణి కస్తూరి బాయి, తనయుడు విష్ణు స్వరూప్‌లు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

పీలేరు, మే 13 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని కలికిరి మండలం తమ ఓటు హక్కును వినియోగించుకున్న రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, నల్లారి సంతోష్‌కుమార్‌రెడ్డి సోదరులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కున వినియోగించుకున్నారు. తమ స్వగ్రామంలోని ఫత్తేగడ పంచాయతీ నగిరిపల్లెలో కూటమి పార్టీల అభ్యర్థులు ఎంపీకు కమలం గుర్తు, ఎమ్మెల్యేకు సైకిల్ గుర్తుపై ఓటు వేశారు. అనంతరం ఓటర్లకు అభివాదం చేస్తూ ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

### రామాపురంలో
## ఎన్నికలు ప్రశాంతం





రామాపురం, మే 13, ప్రభాతవార్త:

మండలంలో 13 గ్రామ పంచాయతీ పరిధిలోని 32 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 80% ఓట్లు పోలయ్యాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసులు శాంతిభద్రల పర్యవేక్షణలో తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు ఎండలు ఌసైతం మహిళా ఓటర్లు, వృద్దులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడం విశేషం. మండలంలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్దకు 5 మొబైల్ టీంలు, 2 స్పెషల్ టీంలు విస్తృతంగా తిరిగాయి. గతంలో ఎన్నడూ కూడా చూడని విధంగా ఎన్నికలు జరగడం పట్ల ప్రజలు, ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఎర్రమరెడ్డిగారిపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో బయ్యారెడ్డిగారిపల్లెలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ఎండ తీవ్రతకు తట్టుకోలేక సాయంత్రం పొద్దుపోయే వరకు కూడా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడం విశేషం. చిట్లూరు నల్లగుట్టపల్లి పంచాయతీలోని కొత్తపల్లె, సూర్యనారాయణపురం పోలింగ్ కేంద్రాల్లో రాత్రి పొద్దుపోయే వరకు ఎన్నికల సిబ్బంది ఓటర్లతో ఓట్లు వేయించడం విశేషం.

# మదనపల్లెలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**-పోలింగ్ 65శాతం**
**-మొరాయించిన ఈవిఎం, వివిపాట్‌లు**
**-కొన్ని కేంద్రాల్లో ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్**
**-7గంటల నుంచే బారులు తీరిన మహిళా ఓటర్లు**
**-ఓటుహక్కు వినియోగించుకొన్న ప్రముఖులు**

మదనపల్లె క్రైం,మే 13 ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికలు మదనపల్లెలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడా ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యింది. నియోజకవర్గంలో చాలా చోట్ల ఉదయం ఈవిఎంలు మొరాయించటం జరిగింది. కొన్ని కేంద్రాల్లో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. కదిరిరోడ్డులోని రాయలసీమ చిల్డ్రన్ అకాడమి పోలింగ్ కేంద్రంలో గంటకుపైగా పోలింగ్ ప్రారంభం కాలేదు. నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ఈవిఎంలు మొరాయించాయి. పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. ఆర్డీఓ హరిప్రసాద్ ఓటుహక్కును వినియోగించుకొన్నారు.

అదే విధంగా ఎమ్మెల్యే అభ్యర్థులు నిస్సార్‌అహ్మద్, షాజహాన్‌బాషా, మల్లెల పవన్‌కుమార్‌రెడ్డిలు తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఓటుహక్కు వినియోగించుకొన్నారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు సక్రమంగా లేకపోవడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రత కారణంగా బారులు తీరిన ఓటర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ బూతుల్లో వెంటిలేషన్ లేకపోవడం వల్ల ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు 15శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 11గంటల వరకు 25శాతం, 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 45శాతం, సాయంత్రం 3గంటల వరకు 54శాతం, 5గంటల నుంచి 6గంటల లోపు 65శాతం ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ ముగిసే సమయానికి 68శాతంఅయినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ బూతుల్లో ఏర్పాటు చేసిన వసతులను ఎన్నికల అధికారి హరిప్రసాద్ పర్యవేక్షించారు. ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా నియోజకవర్గంలోని రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె రూరల్, అర్బన్‌లలో జరుగుతున్న పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. చాలచోట్ల ఓటు హక్కు వినియోగించుకోవటానికి క్యూలైన్లలో బారులు తీరి వుండటం జరిగింది. ముఖ్యంగా మహిళా ఓటర్లు ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకోవటం కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీల్‌చైర్లలో చాలమంది వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. బాలింత తల్లులు కూడా ఓటు హక్కు వినియోగించుకోవటం కోసం రావటంతో వారికి క్యూలైన్‌లో నిలబడకుండా నేరుగా ఓటు హక్కును వినియోగించునేలా ఏర్పాటు చేశారు. బిఎల్ఓలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ స్లిప్‌లు ఇచ్చే ఏర్పాటు చేయటం జరిగింది. ఓటు వేయటానికి వచ్చిన వారి స్లిప్‌లను పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి పంపటం జరిగింది. నీరుగట్టువారిపల్లికి చెందిన కొందరూ తమ ఓటు లేదంటూ వెనక్కి వెళ్లిపోవటం జరిగింది. గత ఎన్నికల్లో తాము ఓటువేశామని, అయితే ప్రస్తుతం తమకు ఓటు హక్కులేదని చెప్పటం జరిగిందన్నారు. కొత్తగా ఓటు హక్కు కల్గిన యువకులు తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోవటం జరిగింది. మహిళలు, వృద్దులు, యువత క్యూలైనలో వేచి వుండి ఓటు వేయటం జరిగిందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య క్యూలైన్లు ఖాళీగా కనపడ్డాయి. వేసవి కావటంతో ఎండ తీవ్రత దృష్టా చాలమంది ఓటర్లు ఉదయం, సాయంత్రం వేళ్లలోనే ఓటు హక్కును వినియోగించుకున్నారు.











## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అభ్యర్థులు



ముద్దనూరు, మే 13, ప్రభాతవార్త:

ముద్దనూరు మేజర్ పంచాయతీలోని బూతులను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోనిర్వహించే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, కడప కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డి, నియోజకవర్గఇండిపెండెంట్ అభ్యర్థి పల్లె ప్రభావతి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి పరిశీలించారు.



# ఎండని లెక్కచేయక ఓటుహక్కును వినియోగించుకున్న వృద్దులు

బద్వేలు అర్బన్ , మే 13 ప్రభాతవార్త : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలో వృద్దులు సైతం వేసవిని లెక్కచేయకుండా గొడుగులు వేసుకుని వయసు పైబడిన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బద్వేలు అర్బన్ మరియు మండల పరిధిలోని పలుగ్రామాలలో ప్రజలందరూ స్వచ్ఛందంగా వారి వారి ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద వృద్దులు ఎక్కువసేపు లైన్‌లో నిలబడకుండా వారు తొందరగా ఓటు వేసుకునే అవకాశం కల్పించడంతో పాటు పలువురు వృద్దులు హర్షం వ్యక్తం చేస్తూ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పలు పోలింగ్ బూత్‌ల వద్ద వైద్య సిబ్బంది వైద్య, ఆరోగ్యశిబిరాలను కూడా ఏర్పాటుచేశారు. ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరనంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే నియోజకవర్గంలోని పలు పోలింగ్‌కేంద్రాలను ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, పలువురు నాయకులు పర్యవేక్షించి పోలింగ్ సరళి తెలుసుకున్నారు.





# ప్రశాంతంగా ఎన్నికలు 90 శాతం ఓటింగ్

రాజుపాళెం,మే13,ప్రభాతవార్త. మండల పరిధిలోని 33 పోలింగ్ కేంద్రాలలో సోమవారం జరిగిన ఎన్నికలు పోలీసు గట్టిబందోబస్తు నడుమ ప్రశాంతంగా జరిగినవి.మండల వ్యాప్తంగా 25146 ఓట్లు ఉండగా 22844 మంది తమ ఓటుహక్కును వినియోగించకొన్నారు.ఈవిధంగా 90.8శాతం ఓటింగ్ నమోదు అయినది ఈఎన్నికలు రాజకీయపార్టిలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి వారి ఓటును వినియోగించుకొనుటకు గ్రామ పంచాయితీ ఎన్నికల మాదిరిగా సాయశక్తుల కృషి చేశారు.మండలంలోని ఒకటి రెండు చోట్ల చెదురు మొదురు ఘటనలు తప్ప ఎటువంటి గొడవలు జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు.సోమాపురంలోని పోలింగ్ కేంద్రంవద్ద ఇరు వర్గా మధ్య చిన్నపాడి గొడవ జరగిన తరువాత ఎన్నికల సరళిని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పరిశీలించారు.అసిస్టంట్ రిటర్నింగ్ అధికారి విజశ్రీ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారిగా వెంకటరెడ్డి ఎన్నికలను పరిశీలించారు. యస్ఐ తులసినాగప్రసాద్ అదనపు పోలీసు బలగాతో అన్ని పోలింగ్ కేంద్రాలవద్ద గట్టి బందొబస్తు ఏర్పాటు చేయటంతోపాటు సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేకనిఘా పెట్టి సిఆర్‌పిఎఫ్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.వైసిపి,టిడిపి నాయకులు వారివారి గ్రామాలలో ఓటింగ్ శాతం పెంచుటకు గట్టి కృషి చేయటంతో 90 శాతం దాటిందని చెప్పాలి.ఓటర్లు ఉదయం 6గంటలకే తమ ఓట్లు వేయుటకు వినియోగించు కొనుటకు క్యూలో నిలబడ్డారు,అదే విధంగా కొన్ని పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 6 గంటల తరువాత క్యూలో ఉన్న ఓటర్లు వారి ఓట్లు రాత్రి 7గంటల దాకా ఓట్లు వేయటం విశేషం,





## ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యే

బద్వేలు , మే 13 ప్రభాతవార్త :

ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డిలు వారి స్వంత గ్రామాలలో ఓటుహక్కును వినియోగించుకున్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని కోరారు. దేశభవిష్యత్తును నిర్దేశించే అవకాశం ఓటుహక్కుతో లేకపోలేదన్నారు. ఈసారి బద్వేలు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెరిగిందని, ఉత్సాహంగా యువత ఓటుహక్కును వినియోగించుకున్నారన్నార.

### నగరంలో 287
## పోలింగ్ బూతులలో పోలింగ్ ప్రశాంతం

ఎండను సైతం లెక్క చేయకుండా బారులు తీరిన ఓటర్లు
- 155, 156, 63, 64, 65 పోలింగ్ బూతుల వద్ద వైసీపీ, టీడీపీ నాయకుల స్వల్ప ఉద్రిక్తత







